Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:6(3), June 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# కోడూరి కౌసల్యాదేవి కథలు - సామాజిక దృక్పథం

డా. ఎ. సునీత,
అసోసియేట్ ప్రొఫెసర్
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్),
బేగంపేట.


డిగ్రీ చదివే రోజులలోనే కథా రచనకు శ్రీకారం చుట్టిన కోడూరి కౌసల్యాదేవి తన సాహితీ వ్యాసంగంలో అనేక కథలు, నవలలు రచించి మధ్య తరగతి పాఠకుల హృదయాలలో మరీ ముఖ్యంగా మహిళల హృదయంలో చెరగని ముద్ర వేసుకున్న రచయిత్రి. వీరు రచించిన కథలు విభిన్న శీర్షికలతో వివిధ కథా సంపుటాలుగా ప్రచురించబడినవి. వాటిలో "శోభకృతు" అనే శీర్షికతో గల కథా సంపుటిలో మొత్తం ఆరు కథలున్నవి అవి

1. శోభకృతు
2. కదంబమాల
3. మాయ
4. 1 + 1 = ?
5. ఆశా కిరణాలు
6. ప్రమిద

ఈ కథలు స్త్రీల దృక్కోణం నుండి సమాజాన్ని జీవితాన్ని చూసే విధానాన్ని వివరిస్తాయి. పితృస్వామ్య వ్యవస్థ స్త్రీ పురుషులకు ఏర్పరచిన ద్వంద్వ విలువలను ప్రశ్నిస్తాయి. వీటి వల్ల స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చిస్తాయి. స్త్రీల సమస్యలను స్త్రీల కోణం నుండి పరిశీలించినపుడే వాటి లోతు అవగతం అవుతుందని తెలియచేస్తాయి.

**కథల విశ్లేషణ**

శోభకృతు కథా సంపుటిలో మొదటి కథ శోభకృతు. ఈ కథలో ఉగాది పండుగకు భర్త మధుమూర్తితో కలిసి పుట్టింటికి వెళ్ళాలని ఆశపడుతుంది అరవింద. కానీ మధుమూర్తికి సెలవులు లేకపోవడంతో ముందుగా అరవిందను వెళ్ళమని తర్వాత పండగ రోజు తాను వస్తానని చెపుతాడు. అరవింద ఒక్కతే పండుగకు పుట్టింటికి



Cover Page


INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:6(3), June 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వెళుతుంది. ఆఫీస్‌లో మధుమూర్తికి ప్రమోషన్ లభిస్తుంది. ఈ శుభవార్తను భార్యకు చెప్పి ఆమె కోపాన్ని పోగొట్టాలని ట్యాక్సీలో అత్తగారింటికి బయలు దేరుతాడు. ముందుగానే అరవిందకు తాను వస్తున్నట్లుగా టెలిగ్రాం పంపిస్తాడు. అమావాస్య రాత్రి ప్రయాణమేమిటని శంకిస్తాడు అరవింద తండ్రి. దీంతో అరవింద తీవ్ర వేదనకు గురౌతుంది. ఆ రోజు మధుమూర్తి రానేరాడు. కంగారుపడి మరునటి రోజు ఉదయమే ఆమె ఇంటికి బయలుదేరుతున్న అరవిందకు అపుడే ట్యాక్సీనుండి దిగి నవ్వుతూ వస్తున్న మధుమూర్తి కనిపిస్తాడు. భర్త రాకతో ఆదుర్దా తగ్గిన అరవింద అతను చెప్పిన ప్రమోషన్ వార్త విని "శుభకృతు వెళుతూ వెళుతూ శుభాన్ని చేతిలో ఉంచి పోయింది" అని ఆనందించడంతో ఈ కథ ముగుస్తుంది.

ఈ కథా సంపుటిలో రెండవ కథ కదంబమాల ఆడపిల్లకు ఆదరణే కానీ ఆర్థిక స్వావలంభన, స్వతంత్రత కల్పించడానికి నిరాకరించే లింగ వివక్ష స్వభావం గల పితృస్వామిక కుటుంబ లక్షణాన్ని కదంబమాల కథలో గమనించవచ్చు. సంపన్న కుటుంబానికి చెందినప్పటికీ "ఆడపిల్లకా చదువు చాలు" – (పుట–37) అనుకొని రమణిని ఆమె ఇష్టాయిష్టాలకు ప్రాధాన్యత ఇవ్వకుండానే స్కూల్ ఫైనల్‌లో స్కూల్ ఫస్ట్ వచ్చినా చదువు మాన్పిస్తారు ఆమె తల్లిదండ్రులు. పై చదువులు చదవాలని ఆశపడిన రమణి కోరిక తీరలేదు. పెద్ద మొత్తం కట్నం ఇచ్చి తమ అంతస్తుకు దగ్గ అల్లుడిని తెచ్చుకుంటారు. వివాహానంతరం రమణి కొత్త కాపురాన్ని చూడటానికి వచ్చిన ఆమె తల్లి రమణి భర్త ప్రోత్సాహంతో చదువుకుంటున్నదని తెలిసి "పెళ్ళయ్యాక లక్షణంగా సంసారం చేసుకోక ఎందుకు నీకీ చదువు? హోటలు మెతుకులు తింటూ ఇల్లంతా గడ్డిమేటలా చిందరవందరగా చేసుకొని ఎందుకీ అవస్థ" (పు–66) అని కూతుర్ని మందలిస్తుంది.

చదువుకున్న స్త్రీలు వంట చెయ్యరు. ఇంటి పనులను నిర్లక్ష్యం చేస్తారు. కుటుంబ బాధ్యతలు పట్టని వారిగా తయారు అవుతారు అనే భావం సమాజంలో నెలకొంది. అందుకే కన్నతల్లి అయినప్పటికీ రమణి చదువును ఆమె ప్రోత్సహించలేకపోయింది. తన కూతురు చక్కగా సంసారం చేసుకుంటే చాలని భావించింది. వివాహానంతరం ఎంతో ఉత్సాహంగా కాలేజీలో చేరిన రమణి చదువుపై దృష్టి సారించలేకపోతుంది. తన చదువు విషయంలో అత్తగారి మామగారి అభిప్రాయాలెలా ఉన్నాయో అని ఒకసారి, సహృదయుడైన భర్తను సరిగా పట్టించుకోలేక పోతున్నానని మరోసారి ఆలోచిస్తూ చదువుపై ఏకాగ్రత పెట్టలేక పోతుంది.

వైవాహిక జీవితంలోకి ప్రవేశించిన తర్వాత చదువుకోవాలని ఆరాటపడే స్త్రీల మనోవేదన రమణిలో ప్రతిబింబిస్తుంది. కుటుంబ బాధ్యతలను చదువు పేరుతో విస్మరించి తప్పు చేస్తున్నాము అనే భావం వారిలో అంతర్లీనంగా దాగి ఉన్నందున ఒక విధమైన మానసిక సంఘర్షణకు గురౌతుంటారు. ఇలాంటి స్థితిని రమణిలోను గమనించవచ్చు. రమణిని ఆమె భర్త చదువుకోమని ప్రోత్సాహాన్ని అందించిన సందర్భంలో "ఇటువంటి వ్యక్తి సాహచర్యం కంటే చదువు ముఖ్యమా? ఇపుడు చదువుకొని నేనేం చేయాలి గనుక" (పు–56) అని కూడా ఆలోచిస్తుంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:6(3), June 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ఇలాంటి వైరుధ్య భావాలతో నలిగిపోయిన రమణి చదువు మానివేసి భర్తతోడిదే జీవితంగా బతకాలని నిర్ణయించుకుంటుంది. స్త్రీలు తమ వ్యక్తిగత జీవితానికన్నా కుటుంబ జీవితానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిరూపించిన కథ కదంబమాల– మాయ కథలోని వస్తువు అభూత కల్పనలకు సంబంధించినది. ఒక చిత్రకారుడికి ఎదురైన అరుదైన సంఘటనను మాయ కథలో చిత్రీకరించడం జరిగింది.

ఎన్నో కుటుంబ ఆంక్షలను ఎదుర్కొంటూ కాలేజీ చదువులకు వచ్చిన ఆడపిల్లలను మగపిల్లలు ప్రేమలంటూ వెంటపడటం, పెద్దలు తమకు నిర్దేశించిన పరిమితులను, కట్టుబాట్లను అవగాహన చేసుకొని వారు నిర్ధేశించిన మార్గంలో నడవాలని భావించే అమ్మాయిలు మగవారు ప్రతిపాదించిన ప్రేమలను తిరస్కరించినా, పెద్దలు నిర్ణయించిన ప్రకారం పెళ్ళిళ్ళు చేసుకొని స్థిరపడ్డాక వాటి ప్రభావం ఎలా ఉంటుందో చూపించిన కథ 1+1=? ఈ కథలో పేషెంట్‌గా తటస్థ పడిన తన పూర్వ ప్రేయసిని చంపుదామనుకొంటాడు డాక్టర్ శ్రీపతి. ఇతని ప్రయత్నం విఫలం కావడంతో కథ సుఖాంతమవుతుంది.

ఆశాకిరణాలు కథలో చిన్న వయసులో వివాహమై బాలవితంతువుగా మారిన ఆశ పునర్వివాహం గురించి ఆలోచించకుండా ఆ ప్రసక్తి లేకుండానే ఆమె చెల్లెలు ఉషకు పెళ్ళి సంబంధాలు చూస్తుంటారు ఆమె తల్లిదండ్రులు ఈ క్రమంలో ఉషకు గతంలో వివాహమై భార్య గతించిన కిరణ్ కుమార్ సంబంధం ఒకటి వస్తుంది. ఈ సందర్భంలో మగవాడికి రెండో పెళ్ళికి లేని అభ్యంతరం ఆడదానికేమిటి (పు–145) అని తండ్రిని ప్రశ్నిస్తుంది. "స్త్రీ పునర్వివాహం గౌరవ కుటంబాలలో నిషిద్ధం, అప్రతిష్ట కూడాను" అన్న సమాధానంతో ఏకీభవించని ఉష తనను ద్వితీయ వివాహం చేసుకోవాలని వచ్చిన కిరణ్ కుమార్ సంగతి ప్రస్తావిస్తూ "మగవాడికి అలాంటి రాత రాస్తున్నాడు దేవుడు. కానీ వాడి బ్రతుకు ఇక ఇంతేనని మూల మగ్గ బెడుతున్నారా? వేష భాషలకు దూరం చేస్తున్నారా? అలాగే ఆడదాన్ని ఎందుకు చూడరు? ఇంట్లో తల్లిదండ్రే సంకోచించకుండా ఆంక్షలు విధిస్తే ఇకపై వాళ్ళ సంగతి చెప్పాలా? ఇది పుట్టిన నాటి నుండి పెట్టుకొనే బొట్టు పువ్వులు మగడు తీసుకొచ్చినవి కావు. అయినా అతడు చనిపోగానే అది ఎందుకు తీసేయాలి? అలా బోడి బొమ్మలా ఎందుకు నిలుచోవాలి? బొట్టు పెట్టుకోకూడదు అని అనుక్షణం గుర్తు చేసుకుంటూ ఎందుకు మగ్గి పోవాలి– (పు–146) అని ఉష తండ్రిని నిలదీస్తుంది. ఉష అన్న మాటలు వితంతువులు కుటుంబంలో గడుపుతున్న దుర్భరమైన జీవితాన్ని నిరూపిస్తున్నాయి. తమ ఇంట్లోనే తన అక్కకు జరిగే ఛిత్కారాలను స్వయంగా చూస్తుంది ఉష. పూజ అయ్యే వరకు అమ్మకు వితంతువు కనిపించడానికి వీలులేదు మాట్లాడదు. పొరపాటుగా అక్క ఎదురుపడినా, ఏదో చండాలాన్ని చూసినట్టు ముఖం మరోపక్కకు త్రిప్పుకు వెళ్ళిపోతుంది. మీ కాఫీ ఉపాహారాల సేవన అయ్యే వరకూ అక్క బయట గదులలోకి రాకుండా ఆ మూల పడి ఉంటుంది. ఒకనాడు అన్నయ్య పరీక్షకు వెళుతూ అక్క ఎదుట పడ్డదని విసుక్కుంటూ వెనక్కు వచ్చేసి మంచినీళ్ళు త్రాగి వెళ్ళాడు. కన్న కూతురని చూడకుండా అమ్మ విసుక్కుంది. ఎవరైనా ఎటైనా వెళ్ళే ప్రయత్నంలో ఉన్నప్పుడు కాస్త చాటున పడి ఉండకూడదా? అని అడిగితే ఆ రోజంతా భోజనం మానేసి ఏడుస్తూ కూర్చుంది అక్క" – (పు–50) అంటూ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:6(3), June 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఉష అన్న మాటలు పుట్టింట్లోనే వితంతువులు ఎంత దీన స్థితిలో ఉన్నారో అనే దానికి అద్దం పడుతున్నవి. స్త్రీలకో న్యాయం, పురుషులకో న్యాయం రాసిన ధర్మశాస్త్రాలను నిరసిస్తూ" ధర్మశాస్త్రమంటూ పక్షపాతంగా చేతికొచ్చినది వ్రాసి మానవుల నెత్తిన రుద్దిన మనువు స్త్రీ అయివుంటే ప్రస్తుతం పురుషులవంభించే స్వేచ్ఛా ప్రవృత్తులన్నీ స్త్రీల పరంగానూ, స్త్రీలు పాటించాల్సిన నిబంధనలన్నీ పురుషుల కన్వయించేట్టుగానూ ఉండును". అన్న మాటలు స్త్రీ పురుషులిరువురికి ద్వంద్వ ప్రమాణాలను ఏర్పరచింది పురుషులే అని నిరూపిస్తున్నాయి.

పూర్వం భర్త చనిపోయిన స్త్రీలు సహగమన ఆచారాన్ని పాటించాల్సి వచ్చేది. కానీ నేడు ఆ దురాచారం నిర్మూలింపబడింది. అయితే వితంతు స్త్రీలు సంఘంలో కుటుంబంలో ఎదుర్కొంటున్న సమస్యలు, వారు జీవితాంతం అనుభవించే మనోవేదన దయనీయమైంది. అందుకే ఒక సందర్భంలో ఉష " సహగమనం మాన్పించిన పుణ్యాత్ముడని చరిత్రలో లిఖించి అందరూ పొగిడే ఆ వ్యక్తి ఎందుకలా అనాలోచితంగా చేశాడా అని వాపోతుంటాను నేను. ఎంత కురూపి అయినా స్త్రీ సహజంగా అలంకార ప్రియ, అలంకారానికి దూరమైన స్త్రీ హృదయ వేదనను అతడు పురుషుడు కనుక అర్థం చేసుకోలేక పోయాడు. ఏ మాత్రం అర్థం చేసుకోలిగినా, అగ్ని జ్వాలలో కొద్ది నిమిషాల కాలం మాత్రమే బాధపడి పవిత్రంగా ఆహుతైపోయే అదృష్ట దశ నుండి జీవితాంతం చిత్రహింసననుభవించే హీన స్థితిలోకి తోయడు (పు–159) అన్న మాటలు వితంతువుగా జీవించటంలోకి హింసను నిరూపిస్తున్నాయి. ఇది సహగమనాన్ని సమర్థించడం కాదు. సహగమనంలోని హింసను మించిన హింస వితంతు జీవితంలో ఉన్నాయని తీవ్ర స్వరంతో చెప్పటం ఇది.

అంతేకాక స్త్రీల సమస్యలను స్త్రీలే అర్థం చేసుకుంటారనే ఆలోచనను ఈ మాటల ద్వారా ముందుకు తీసుకువచ్చింది రచయిత్రి. అందుకే ఉష ఒక స్త్రీగా ధర్మ శాస్త్రాలను సంస్కరణోద్యమాలను స్త్రీల కోణం నుండి పరిశీలించి వాటిలోని ద్వంద్వ విలువలను గుర్తించింది. వీటి కారణముగా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రయత్నించిన సంస్కరణోద్యమాలలోని పరిమితులను గుర్తించింది. సమస్యలను ఎదుర్కొనే వారికే ఖచ్చితమైన పరిష్కార మార్గాలు తెలుస్తాయనే కొత్త భావనను ఈ కథలో ప్రవేశపెట్టింది రచయిత్రి. అందుకే సతీసహగమన ఆచారాన్ని నిర్మూలింపచేసి స్త్రీలకు జీవించే అవకాశాన్ని కల్పించిన సంస్కరణ కర్తల నిర్ణయాన్ని ఉష అంగీకరించలేకపోయింది. సమాజంలో వితంతువుగా గుర్తింపబడి వివక్షాపూరిత జీవితాన్ని గడిపే అవకాశం కల్పించడమే ఈ సమస్యకు సరైన పరిష్కారం కాదని ఆమె భావన. "ఈ ప్రపంచంలో తనకు ఒకసారి జరిగిన లోటును భర్తీ చేసుకునే అవకాశం పురుషుడికి ఉన్నప్పుడు స్త్రీకి కూడా అటువంటి అవకాశం ఉండాలని, అపుడే వారు సంపూర్ణమైన జీవితాన్ని గడుపుతారని (పు–160) స్త్రీల కోణం నుండి పరిష్కార మార్గాన్ని సూచించడమే గాకుండా ఆశ జీవితాన్ని సుఖాంతం చేసి చూపిస్తుంది.

గృహ జీవితాన్ని గడుపుతున్న స్త్రీల పట్ల పురుషులకు చులకన భావం ఉంటుందనే విషయాన్ని వివరించిన కథ ప్రమిద. ఈ కథలో చక్కగా గృహాలంకరణ చేసిన భార్యను "తీరికగా ఇంట్లో కూర్చుని మగవాడు చెమటోడ్చి తెచ్చిన డబ్బును ఎన్ని విలాసాలకైనా ఉపయోగిస్తారు మీకేం (పు–169) అంటాడు మధు. స్త్రీలు చేసే ఇంటి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:6(3), June 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

పనికి విలువ లేకపోవడం మధు మాటలలో వ్యక్తమౌతుంది. దీన్ని బట్టి స్త్రీలు నిర్వహించే గృహకృత్య నిర్వహణకు అటు కుటుంబంలోను ఇటు సమాజంలోను తగిన స్థానం కానీ, విలువ కానీ లేవు. అయినప్పటికీ ఆదర్శ స్త్రీగా పేరు తెచ్చుకోవాలంటే గృహ ధర్మాన్ని పాటించాలి స్త్రీలు. ఇదొక వైరుధ్యం.

మొత్తం మీద కోడూరి కౌసల్యాదేవి కథలు పితృస్వామ్య సమాజం వివాహ వ్యవస్థలోను, కుటుంబ వ్యవస్థలోను స్త్రీ పురుషులకేర్పచిన ద్వంద్వ విలువల వలన స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించాయి. స్త్రీల సమస్యలను స్త్రీల కోణం నుండి పరిశీలించాల్సిన ఆవశ్యకతను తెలియచేసాయి. అంతేగాక స్త్రీల సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించిన సంస్కరణ కర్తల నిర్ణయాలను వ్యతిరేకించాయి. సమస్యలను ఎదుర్కొంటున్న స్త్రీలే వాటికి అసలైన పరిష్కారాలను అన్వేషించగలరని నొక్కి చెప్పాయి. ఈ రకంగా సంప్రదాయాల పేరిట గాని, సంస్కరణల పేరిట గానీ స్త్రీల ప్రమేయం లేకుండా వారి జీవితాలను శాసిస్తున్న సమాజ వైఖరిని తప్పు పడుతూ స్త్రీలు ఏమి కావాలని కోరుకుంటున్నారో వారి నుండే తెలుసుకొని వాటిని సమాజ జీవితాచరణలో ప్రవేశపెట్టినపుడు స్త్రీల జీవితాలలో అభివృద్ధి వస్తుందని చెప్పినట్లయింది.

**ఆధార గ్రంథాలు :**

1. వల్లంపాటి వెంకట సుబ్బయ్య – కథాశిల్పం.
2. కాత్యాయనీ విద్మహే – సంప్రదాయ సాహిత్యం – స్త్రీవాద దృక్పథం.
3. కోడూరి కౌసల్యాదేవి – శోభకృతు (కథల సంపుటి)